## ఎట్టకేలకు సౌత్ మోపూరు ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణ



**నెల్లూరు అగ్రికల్చర్, అక్టోబర్3, ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ బలపరిచిన అభ్యర్థి రెండు ఓట్లతో విజయం సాధించాడని, అయితే అధికారులు ఎన్నికల ఫలితా లను తారుమారు చేసి తెలుగు దేశం బలపరిచిన అభ్యర్థి విజయం సాధించి నట్లు ప్రకటించారని, సౌత్ మోపూరు వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ ఎస్ఎంసి ఎన్నికలపై అక్టోబర్ 1న సిపిఐ ఆందోళన చేపట్టి ఎన్నికల నిర్వహణను తప్పు పట్టిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికలను శనివారం వాణిశ్రీ జడ్పీ హైస్కూల్లో మరోమారు నిర్వహించేందుకు అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో సిపిఐ, సిపిఎం పార్టీలు ఆందోళనను ఉధృతం చేశాయి. దివంగత నేత పముజుల దశరథరామయ్య కుమారుడు పముజుల అజయ్ కుమార్ సారథ్యంలో ఎస్ఎంసి ఎన్నికల నిర్వహణను ఆపాలంటూ సౌత్మోపూరు వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూల్ ఎదుట సిపిఐ, సిపిఎం శ్రేణులు నిరసన ధర్నాను నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి అరిగెల సాయి, మండల సహాయ కార్యదర్శి ఆదినారాయణ, సిపిఎం మండల కార్యదర్శి జనార్ధన్, సీపీఐ జిల్లా సమితి నాయకులు లీలా మోహన్, సిపిఐ గూడూరు మండల కార్యదర్శి సునీల్ తదితరులు ఈ నిరసన ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు మాట్లాడుతూ ఎస్ఎంసీ ఎన్నికల్లో సీపీఐ బలపరిచిన అభ్యర్థి రెండు ఓట్ల మెజారిటీతో విజయం సాధించినప్పటికీ, ఎన్నికల ఫలితాలను అధికారికంగా ప్రకటించకుండా హెడ్మాస్టర్ పెండింగ్లో పెట్టారని సీపీఐ నాయకులు ఆరోపించారు. ఆయన వ్యవహరించిన తీరుపై ఆధారాలతో సహా ఫోటోలను ఈ ధర్నాలో ప్రదర్శించారు. అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహరిస్తూ, గెలిచిన అభ్యర్థి విజయం సాధించలేదని చెప్పడం ప్రజాస్వామ్య ఎన్నికల ప్రక్రియను అపహాస్యం చేయడమేనని వారు పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలను ప్రకటించాల్సిన బాధ్యత ఉన్న హెడ్మాస్టర్ రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి వ్యవహరించడం పట్ల సీపీఐ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఒక దశలో ఆందోళన ఉధృతం కావడంతో పార్టీ శ్రేణులు అక్కడే బయటనుంచి ఎన్నికలను ఆపాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. పాఠశాల స్థాయిలో జరిగే ఎస్ఎంసీ ఎన్నికలను సైతం రాజకీయ కోణంలో ప్రభావితం చేయడం సరికాదని పేర్కొంది. ఈ వ్యవహారంపై విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పరిశీలించి సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో పముజల హరి, సౌత్ మాపూరు పార్టీ శ్రేణులు, కొమ్మరపూడి సిపిఐ శాఖ నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు కోట మండలంలో ఎమ్మెల్యే పర్యటన



**కోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** పల్లెపండగ 3.0లో భాగంగా ఆదివారం కోట మండలంలో గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్కుమార్ పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం నెల్లూరుపల్లి కొత్తపాళెంలో రూ.15 లక్షల వ్యయంతో 7 సిసి రోడ్లకు శంకుస్థాపన, అనంతరం గూడలి గ్రామంలో 4 సిసి రోడ్లకు రూ.22 లక్షలతో శంకుస్థాపన, చెందోడులో 4 సిసి రోడ్లకు రూ.16.70 లక్షలతో శంకు స్థాపన, మధ్యాహ్నం కోటలో 5 సిమెంటు రోడ్లకు రూ.42 లక్షల వ్యయంతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది.

## పల్లెల్లో పండగే పండగ

– 3.0తో సిసి రోడ్లకు మహర్దశ



**కోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం పల్లెల ప్రగతికి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లెప ండగ 3.0 పనులకు శ్రీకారంచుట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ రాక ముందే ప్రతి నియో జకవర్గంలో ఈ కార్యక్రమం నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించారు. ఇప్పటికే రెండు విడతలుగా నిర్వహించిన పల్లెపండ గలతో కోట మండలంలో 4 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు జరిగాయి. మారుమూల గ్రామాలకు రోడ్డు వసతి కలగడమే కాకుండా అభివృద్ధి పనులు జరిగాయి. రెండు విడతల్లో కేంద్రప్రభుత్వ నిధులు వెచ్చించారు. 3.0లో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంయుక్తంగా పనులు చేపట్టనున్నాయి. పల్లెపండగ 3.0 అమల్లో సిసి రోడ్లపైనే దృష్టి సారించనున్నారు. రహదారులు లేని గ్రామాలను గుర్తించి కొత్తగా రోడ్లు నిర్మించడం, గ్రామాల్లో మట్టి, గ్రావెల్ రోడ్లను సిమెంటు రోడ్డుగా ఏర్పాటు చేయనున్నారు. ఆ మేరకు ఆదివారం కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం, చెందోడు, కోట, గూడలి గ్రామాల్లో సిమెంటు రోడ్లకు గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్కుమార్ శంకుస్థాపన చేయనున్నారు.

## డాక్టర్ ప్రభాకర్ నాయుడు మృతి తీరని లోటు

**బిట్రగుంట అక్టోబర్ 3 ప్రభాతవార్త :** కావలి మాజీ మున్సిపల్ చైర్మన్, ప్రజా వైద్యులు డాక్టర్ ఎన్ ప్రభాకర్ నాయుడు మృతి పట్ల రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామిశెట్టి వెంకట సుబ్బారావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు ప్రాణాలను కాపాడిన వైద్యునిగా, ప్రజలకు డాక్టర్ ప్రభాకర్ నాయుడు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి, బాధకు గురిచేసిందని, వైద్య రంగంలో ఆయన అందించిన సేవలు, ప్రజల పట్ల చూపిన ఆత్మీయత, ముఖ్యంగా నాతో మరియు మా కుటుంబ సభ్యులతో ఆయనకు ఉన్న అనుబంధం చిరస్మరణీయ మన్నారు .ఆయన సేవా భావం, ప్రజల కోసం చేసిన కృషి ఎప్పటికీ గుర్తుండిపోతాయని వారి పవిత్ర ఆత్మకుశాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ఆ భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాను అని ఆయన పేర్కొన్నారు

## డాక్టర్ ప్రభాకర్ నాయుడుకి నివాళులర్పించిన కావలి వైసిపి నేతలు



**కావలి, అక్టోబర్3, ప్రభాతవార్త:** ప్రజా వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మృతి చెందిన సందర్భంగా వైసిపి కావలి నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సూచనల మేరకు శనివారం కావలి వైసిపి నేతలు ఆయన పార్థివ దేహాన్ని సంద ర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చడం జరిగింది. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, మాజీ జడ్పిటిసి సభ్యులు జంపాని రాఘవులు,మాజీ కౌన్సిలర్లు శ్రీనివాసులు రెడ్డి, కనపర్తి రాజశేఖర్,గుడ్లూరు మాల్యాద్రి,3వ వార్డ్ ఇంచార్జ్ మండల కృష్ణారావు, వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డిబిఎస్ కళాశాలలో డాక్టర్ ప్రభాకర్ నాయుడుకి ఘన నివాళి



**కావలి,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ప్రముఖ వైద్యులు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్,డి బిఎస్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మాజీ గవర్ని ంగ్ బాడీ సభ్యులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు చిత్రపటానికి శనివారం పూలమాలలు వేసి ఘన ంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సంతాప సభలో కళాశాల ఛైర్మన్ డాక్టర్ దామిశెట్టి బాల సురేష్ బాబు,కరస్పాండెంట్ దామిశెట్టి సుధీర్ నాయుడు లు మాట్లాడారు డాక్టర్ ప్రభాకర్ నాయుడు మృతి కావలి ప్రజలకు, డిబిఎస్ కళాశాలకు తీరనిలోటు అని తెలియజేశారు.అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని,కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ట్రెజరర్ దామిశెట్టి రామ్ చరణ్ తేజ, ప్రిన్సిపల్ డాక్టర్ టివి రావు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆరవ తేది వరకు మద్యం షాపుల గడువు పొడిగింపు



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** కోవూరు ఎక్సైజ్ శాఖ పరిధిలోని నాలుగు మండలాలకు సంబంధించి ఖాళీగా ఉన్న 6 మద్యం షాపులకు సంబంధించి దరఖాస్తు తేదిని అక్టోబర్ 6వ తేది రాత్రి 12 గంటల వరకు పొడిగించడం జరిగిందని కోవూరు ఎక్సైజ్ సీఐ కిషోర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన మాట్లాడుతూ కోవూరు మండలంలో ఒక మద్యం షాపు, విడవలూరు మండలం వావిళ్లలో ఒక షాపు, అల్లూరు మండలంలో అల్లూరు టౌన్లో 3 మద్యం షాపులు, గోగులపల్లిలో ఒక మద్యం షాపుకు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్ద్వారా గానీ, ఆఫ్లైన్ ద్వారా కానీ హైబ్రిడ్ పద్ధతి ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ మద్యం షాపులకు దరఖాస్తు చేసుకునే వారు 3 లక్షల డీడీతో పాటు వెయ్యి రూపాయలు ప్రాసెసింగ్ ఛార్జీలతో కలిసి ఆన్లైన్లో గానీ, ఆఫ్లైన్లో గానీ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కోవూరు ఖాళీగా ఉన్న మద్యం షాపుకు కనీసం 8 దరఖాస్తులు వస్తేనే డిప్ తీయడం జరుగుతుందన్నారు. అల్లూరు, గోగులపల్లి , వావిళ్లలోని మద్యం షాపులకు కనీసం 4 దరఖాస్తులు రావాల్సి ఉంటుందన్నారు. ఈ నెల 8వ తేది జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఈ మద్యం షాపులకు సంబంధించి లక్కీ డిప్ తీయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## పంచాయతీవార్డుల విభజనను లోపాలు సరిదిద్దండి



**బిట్రగుంట అక్టోబర్ 3 ప్రభాతవార్త :** బోగోలు గ్రామ పంచాయితీ పరిధిలో అస్తవ్యస్తంగా జరిగిన వార్డుల విభజనపై మండల మాజీ వైసీపీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ మద్దిబోయిన వీర రఘు ఆధ్వర్యంలో శనివారం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా బోగోలు గ్రామపంచాయతీ వార్డుల విభజన అస్తవ్యస్తంగా జరిగిందని దీనివలన ఓటర్లు ఓటర్లు తీవ్ర ఇబ్బందికి గురి కావడమే కాకుండా ఓటు హక్కు వినియోగించుకోవడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొనవలసి వస్తుందని ఈ విషయమై గతంలో అనేకమార్లు సంబంధిత అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పటికీ ఓటర్ల జాబితాలో ఎటువంటి సవరణలు చేయకుండా ఎటువంటి మార్పులు చేర్పులు చేయకుండా అస్తవ్యస్తంగా ఉన్న ఓటర్ల జాబితాను అదేవిధంగా కొనసాగించడం సరైన చర్య కాదని ఆయన ఆరోపించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పంచాయతీ అధికారి వెంటనే చర్యలు చేపట్టి ఓటర్ల జాబితా గందరగోళానికి కారకులైన నిర్లక్ష్యపు ధోరణి లో ఉన్న సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవడమే కాకుండా బోగోలు పంచాయతీ ఓటర్ల జాబితాను గతంలో మాదిరిగా ఒక పద్ధతి ప్రకారం తయారుచేసి ఓటర్ల గందరగోళాన్ని తొలగించవలసిందిగా కోరుతూ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో బోగోలు గ్రామ మాజీ సర్పంచ్ పర్రి అంకులయ్య కావలి నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కళ్యాణ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఏకే సుందర్ రాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు మేకల సాల్మన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు నాయబ్ రసూల్, మాజీ ఎంపీటీసీ మల్లె మోహన్ రావు , సీనియర్ నాయకులు గోపిశెట్టి వెంకయ్య, తోటపల్లి సాగర్ , మిట్ట పిచ్చయ్య , చిన్నప్ప విజయ్ కుమార్ అలియాస్ రెడ్డి, అంతా రాజ్ బర్నాడ్, దాసరి సురేష్, గంగపట్ల పాపయ్య, పాల్ ప్రభాకర్ బంకా రాజన్మాజీ వార్డు సభ్యులు కుందుర్తి వేణు, రాజశేఖర్, షేక్ మహబూబ్ బాషా, బలిజాట్ల శ్రీధర్, మధు మధు మధు, గుత్తి సుధాకర్, సుక్కు మధు, దేవరకొండ వరుణ్ తేజ్, దొడ్ల నకుల్ రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, పూతల ప్రసాద్, జోషి, ఎస్.కె కాలేశా ఎస్ కే మస్తాన్ వల్లి ఎస్ కే జిలాని, షకీల్, బంక కమల్, గంగ పట్ల నరసబాబు, వినుకోటి మల్లికార్జున, కాశీ వెంకటేశ్వర్లు, పులి వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## ఆర్ఎస్ఆర్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**బిట్రగుంట అక్టోబర్ 3 ప్రభాతవార్త :** బోగోలు మండలం కడనూతల గ్రామంలో గల రామిరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నాడు పూర్వ విద్యార్థుల సమ్మేళనం "అలుమిని మీట్ 2కె26" పేరుతో ఘనంగా నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి కళాశాల డైరెక్టర్ డాక్టర్ కె.రాజారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలలో కలుసుకోవడం ఒక గొప్ప వేదికని, వారి వారి ఇండస్ట్రీ అనుభవాలను ప్రస్తుత విద్యార్థులకు తెలియజేయడం, వాళ్లతో కలిసి మాట్లాడడం ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులకు ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ ఎప్పుడు గ్రీన్ కార్పెట్ పరుస్తుందని, వారికి కావలసిన సకల సౌకర్యాలు కల్పించడానికి ఎల్లవేళల ముందుంటుందని అలాగే పూర్వ విద్యార్థులు ఎల్లవేళలా ఆర్ ఎస్ ఆర్ బ్రాండ్ అంబాసిడర్స్ గా ఆహ్వానిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మరియు కాలేజ్ అల్యూమిని కోఆర్డినేటర్ అయిన డాక్టర్ ఐ మాల్యాద్రి రెడ్డి మాట్లాడుతూ ఈ సమ్మేళనం కేవలం పాత రోజులను గుర్తుచేసుకోవడానికి మాత్రమే కాదు; మీ అనుభవాలను, విజయాలను ప్రస్తుత విద్యార్థులతో పంచుకోవడానికి, మీ స్నేహాలను మరింత బలోపేతం చేసుకోవడానికి ఒక గొప్ప అవకాశం. మీ విజయ ప్రస్థానం ప్రస్తుత విద్యార్థులకు ఎంతో స్ఫూర్తినిస్తుంది అని తెలిపారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒక్కొక్కరుగా వారి అనుభవ పాఠాలు వాళ్ళ మిత్రులకి ప్రస్తుత విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించుకొని ఆనందించారు. అనంతరం పూర్వ విద్యార్థులకు కాలేజ్ మేనేజ్మెంట్ మెమొంటోల్లను బహుకరించారు. అనంతరం వినోద కార్యక్రమాలలో పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమం ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బందితోపాటు పూర్వ విద్యార్థుల తో పాటు వారి ఫ్యామిలీస్, బీటెక్ విద్యార్థిని విద్యార్థులు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు తదితరులు పాల్గొనీ విజయవంతం చేశారు.

## వైసీపీ మద్దతుతోనే నా విజయం

: విద్యా కమిటీ చైర్మన్ కాండ్ర పల్లవి



**కొడవలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మండలంలోని వెంకన్నపురం ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుతోనే తాను చైర్మన్గా విజయం సాధించానని కాండ్ర పల్లవి తెలిపారు. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో టీడీపీ వారు తనకు ఒక్క ఓటు కూడా వేయలేదని పేర్కొన్నారు. తనను గెలిపించిన విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.తాను వైసీపీలోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. విద్యా కమిటీ ఎన్నికలకు సంబంధించి సోషల్ మీడియాలో వస్తున్న వార్తలు అవాస్తవమని ఆమె పేర్కొన్నారు.

## గొల్లపల్లిలో ఎస్డబ్ల్యూపిసి షెడ్, పరిసరాల పరిశుభ్రతకు చర్యలు

– పారిశుధ్య నిర్వహణపై పంచాయతీ ప్రత్యేక దృష్టి



**చేజర్ల, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** గ్రామంలో పారిశుధ్య ప్రమాణాలను మెరుగుపరిచి, ఘన వ్యర్థాల నిర్వహణను మరింత సమర్థవంతంగా చేపట్టే దిశగా గొల్లపల్లి గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టింది. శనివారం పంచాయతీ అభివృద్ధి అధికారి (పీడీఓ) పర్యవేక్షణలో ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పరిసర ప్రాంతాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పరిసరాల్లో పేరుకుపోయిన వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి పరిసరాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దారు. ప్రతిరోజూ ఇంటింటి నుంచి సేకరిస్తున్న వ్యర్థాలను క్రమబద్ధంగా నిర్వహించేందుకు షెడ్ వద్ద ఏర్పాటు చేసిన నిర్దేశిత తొట్టెలు, బిన్లలో వాటిని వేరు చేసి నిల్వ చేసేలా చర్యలు తీసుకున్నారు. ఇంటింటి నుంచి సేకరించే వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించడం ద్వారా గ్రామంలో చెత్త సమస్యను నియంత్రించడంతో పాటు దోమలు, ఈగలు, దుర్వాసన వంటి సమస్యలను నివారించవచ్చని అధికారులు తెలిపారు. ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచేందుకు సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, పరిసరాల పరిశుభ్రతను కాపాడటం, ప్రజారోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత కల్పించడమే,ప్రధాన ఉద్దేశమని పంచాయతీ అభివృద్ధి అధికారి తెలిపారు. ప్రజలు కూడా తమ ఇళ్ల నుంచి వెలువడే చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేసి, వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకుండా సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన గ్రామం ఆరోగ్యకరమైన గ్రామం" అనే లక్ష్యంతో గొల్లపల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్యక్రమాలను నిరంతరం కొనసాగించనున్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రజా వైద్యునికి సంతాపం తెలిపిన మాలేపాటి లోకేష్



**కావలి, అక్టోబర్ 3,ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్యమే తన ఆనందంగా భావించి, వైద్య వృత్తికే వన్నెతెచ్చిన ప్రజా వైద్యులు,మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు అకాల మరణం పట్ల దగదర్తి మండల టిడిపి యువ నాయకులు మాలేపాటి లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. శనివారం ఆయన భౌతికకాయాన్ని దర్శి ంచి పూలమాలవేసి సంతాపం తెలియజేశారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు,జిల్లా రైతు సంఘ నాయకులు బొట్లగుంట శ్రీహరి నాయుడు,కమ్మ సంఘం అధ్యక్షులు మాకినేని మాల్యాద్రి నాయుడులతో మాట్లాడుతూ తన తండ్రి సుబ్బానాయుడుకి, డాక్టర్గా ఉన్న అనుబంధం గురించి, ప్రజలకు చేసిన సేవల గురించి గుర్తుచేసుకున్నారు.

## ప్రధాని మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని చీరలు పంపిణీ



**కావలి,అక్టోబర్ 03, ప్రభాతవార్త:** కావలి 1వ పట్టణంలో రాష్ట్ర కిసాన్ మోర్చా మీడియా కన్వీనర్ మద్రిబోయన అనిత ఆధ్వర్యంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి పర్యవేక్షణలో పట్టణ అధ్యక్షులు మంద కిరణ్ సమక్షంలో శనివారం స్థానిక రెండవ వార్డులో అంగన్వాడీ పిల్లల తల్లులైన గర్భవతులకు, ఆయాలకు, అంగన్వాడీ టీచర్లను ఘనంగా సత్కరించి చీరల పంపిణీ చేయడం జరిగింది. పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర బిజెపి సహా కోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వివి రంగారెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సన్నిగంటి శీనయ్య, సీనియర్ నాయకులు కుట్టు బోయిన బ్రహ్మానందం, మట్టా మల్లికార్జున ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిఎమ్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్నటువంటి పిల్లల తల్లులైన గర్భవతులకు వివిధ రకాలుగా పౌష్టిక ఆహారం అందించడం జరుగుతుందని తెలియజేశారు. వాళ్లకి బాలామృతం,బియ్యము, కోడిగుడ్లు,పాలు ఇతర బల మైన పౌష్టికాహారం కేంద్ర ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది .బిజెపి రాష్ట్ర సహాకోశాధికారి కందుకూరి వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ.ఈ కార్యక్రమాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలు బిడ్డను కనేటప్పుడు పౌష్టికాహార లోపం వలన ఇబ్బందులు పడకుండా ఉండడం కోసం కేంద్ర ప్రభుత్వం వాళ్లకి అనేక పౌష్టికాహారం కిట్లు అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ మాల్యాద్రి మాట్లాడుతూ పౌష్టికాహార లోపం వలన కాన్పుల సమయంలో కేంద్ర ప్రభుత్వం ఐదు రకాల పౌష్టికాహారాలను అందజేయడం జరుగుతుందన్నారు.

## ఎస్యంసీ ఎన్నికలలో టీడిపి మద్దతుదారుల విజయం



**రాపూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాపూరు మేజర్ పంచాయితీలోని 10 ప్రభుత్వ పాఠశాలలకు జరిగిన స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో అన్ని పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే విజయం సాధించారు. వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశాల మేరకు, పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి, మండల తెలుగుదేశం అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి, రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,సీనియర్ నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, పర్యవేక్షణలో జరిగిన ఈ ఎన్నికలలో అన్ని పాఠశాలల్లో తెలుగుదేశం మద్దతు దారులే విజయం సాధించినట్లు రాపూరు షాధీ మంజిల్ ఛైర్మన్ షేక్ ముక్తియార్ తెలిపారు. అన్ని పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే విజయం సాధించేలా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ రాష్ట ఆర్గనైజింగ్ సెక్రటరీ పచ్చిగళ్ల రత్నం, తెలుగుదేశం పార్టీ నాయకులు కూనిపోగు కన్నయ్య, సమయం ప్రసాద్, చింతగుంట రాజా, మహిళా నాయకురాలు వెంకటరమణమ్మ,కుంచం వేమయ్య,తదితరులు పర్యవేక్షించారు.

## ఎస్యంసీ ఎన్నికలలో మూడుచోట్ల వైసిపి మద్దతుదారుల విజయం



**రాపూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండలంలో శనివారం జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఏన్నికలలో వైసిపి మద్దతుదారులు మూడు చోట్ల విజయం సాధించారు. గోనుపల్లి అరుంధతీయ వాడ, పంగిలి బీసి కాలనీ, చెర్లోపల్లి గ్రామాలలో వైసిపి మద్దతు దారులు గెలుపొందారు.గోనుపల్లిలో పెంచలకోన మాజీ ఛైర్మన్, మాజీ పాలకమండలి సభ్యుడు నెల్లూరు రవీంద్రా రెడ్డి, నెల్లూరు శివకుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో, పంగిలి గ్రామంలో తమ్మిశెట్టి లక్ష్మయ్య,వల్లెపు వెంకటాద్రి, దాదినేని సుబ్బయ్య, రాపూరు రామయ్య, సంగటి సుబ్బయ్య, వల్లేపు పెద్దబ్బయ్య, దేవళ్ల నరసింహులు, తిరుపతి పెంచల స్వామి, గుర్రాల ప్రసన్న కుమార్,లు ఎన్నికలలో వైసిపి మద్దతుదారులు గెలుపొందేలా చూశారు. చెర్లోపల్లి గ్రామంలో వంకివోలు ఉమామహేశ్వర రెడ్డి వైసిపి మద్దతుదారుడు పాఠశాల ఎన్నికలలో విజయం సాధిం చేలా కృషి చేయడం జరిగింది. వైసిపి రాష్ట కమిటీ సభ్యుడు పాపకన్ను మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో వారు ఎన్నికలలో వైసిపి మద్దతుదారులు విజయం సాధించేలా ఎన్నికల ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు.

## ఏస్యంసీలో విజయం సాధించిన వారికి చెన్ను అశోక్ రెడ్డి అభినందనలు



**రాపూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండలంలో జరిగిన పాఠశాల మేనేజ్ మెంట్ కమిటీ ఏన్నికలలో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ మద్దతు దారులకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెన్ను అశోక్ రెడ్డి అభినందనలు తెలిపారు. రాపూరు మండలంలో శుక్రవారం జరిగిన పాఠశాల మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలలో 10 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, 1 యూపి పాఠశాల, 2 గురుకులాలు, 62 ప్రైమరీ పాఠశాలల్లో మూడు మినహా మిగిలిన అన్ని స్థానాల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడం మండలంలో తెలుగుదేశం పార్టీకి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖా మంత్రి నారా లోకేష్, వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ కు తల్లితండ్రులలో వున్న ప్రజా అభిమానాన్ని సాటిచెపుతుందన్నారు. నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు పాఠశాల అభివృద్ధికి మరింతగా కృషి చేసి రాష్టంలో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని కోరారు.

## నృసింహుని అన్న ప్రసాదానికి రూ.1,01,116 విరాళం



**రాపూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి నిత్య అన్న ప్రసాదానికి శనివారం బద్వేల్ టౌన్ వాస్తవ్యులు రూ.1,01,116 విరాళం అంద జేసినట్లు ఆలయ ఇన్చార్జ్ కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి తెలిపారు. బద్వేల్ టౌన్కు చెందిన స్వామి వారి భక్తులు చాటకొండు నరసింహులు ఈ విరాళాన్ని అందజేసినట్లు ఆయన తెలిపారు. స్వామి వారి అన్న ప్రసాదానికి విరాళం అందించిన దాతలకు స్వామి వారి చిత్రపతం, శేషవస్త్రాములు,తీర్థ ప్రసాదాలను అందించినట్లు జనార్ధన్ రెడ్డి తెలిపారు.

## రెండు బైక్లు ఢీకోన్న ఘటనలో మహిళకు గాయాలు



**రాపూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన సమీపంలో రెండు బైక్లు ఢీకోన్న సంఘటనలో బైక్పై వెలుతున్న మహిళకు గాయాలయ్యిన సంఘటన శనివారం రాపూరు మండలంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబందించి 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. గూడూరు మండలం విందూరు గ్రామానికి చెందిన అమరావతి తన కుమారునితో కలసి పెంచలకోనకు స్వామి వారి దర్శనార్థం బైక్పై వెలుతుండగా వారు ప్రయాణిస్తున్న బైక్ను వెనుకనుండి వచ్చిన మరో బైక్ ఢీ కోనడంతో బైక్పై నుండి పడి తల్లి అమరావతికి గాయాలయ్యాయి. కూమారుడు ఇచ్చిన సమాచారం మేరకు రాపూరు 108 సిబ్బంది ఈయంటీ మురళీకృష్ణ, పైలెట్ అబ్దుల్ ఖాధర్ సంఘటనా స్థలానికి చేరుకోని గాయపడిన మహిళకు ప్రధమ చికిత్స చేసి, అనంతరం రాపూరు ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు.

## పాఠశాలకు మంచి నీటి డ్రమ్ముల వితరణ



**కావలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని వెంగళరావు నగర్ శ్రీ పొట్టి శ్రీరాములు పుర పాలక ఉన్నత పాఠశాలకు వింజ మూరు వాస్తవ్యులు కానుగో పాండు రంగారావు,విజయలక్ష్మీల జ్ఞాప కార్థం వారి ద్వితీయ కుమా రుడు కానుగో రాము,కోడలు కాత్యాయని, మనవరాలు మోక్ష విద్యార్థినీ విద్యార్థులు తాగునీటి సౌకర్యార్థం రెండు స్టీలు మంచినీళ్ళ డ్రమ్ములను శనివారం వితరణ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిప్పిరెడ్డి కొండారెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ చేయాలని చాలామందికి ఉంటుంది కానీ, సరైనటువంటి సమయము,అవకాశము అందరికీ రాదన్నారు. అలాంటి కోవకి చెందినటువంటి వింజమూరు వాస్తవ్యుడు రాము దిగిన వెంటనే ఏది ఉపయోగమో అది పాఠశాలకు విరాళంగా ఇచ్చేదానికి సిద్ధంగా ఉన్నానని చెప్పగా తను మొదటగా మంచినీటి డ్రమ్ములు తక్షణం అవసరం అని దాతకు తెలిపిన మరు క్షణం ఆలోచించకుండా అందజేయడం జరిగిందని తెలిపారు. దాత తనకు చాలా సుపరిచితుడని చిన్నప్పటినుండి సేవాభావంలో ముందుంటారని ఇలాంటి వ్యక్తులు సమాజానికి చాలా అవసరమని తెలియజేశారు. సేవ చేయాలి అనుకొనే వాళ్ల ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని పేద బడుగు బలహీన వర్గాలకు తమ శక్తి వంచన లేకుండా సహాయం చేయాలని కోరారు. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎస్కే.పాహీముద్దీన్,బి.సరళ కుమారి, ఎం.భాగ్యమ్మ,జి.నృజన,టి.భాస్కర రావు, ఎం.జనార్ధన్రెడ్డి, కే.తిరుపతయ్య, టి.సావిత్రి,పి.శాంతకుమారి,పి.వెంకటకృష్ణ,పి.శ్రీహరి,విద్యార్థినీ విద్యా ర్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

(See regulation-15(1) (a))

**విశాఖపట్నం డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ వారి సమక్షంలో**
గ్రౌండ్ & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-20

**O.A No. 769/2026**

కెనరా బ్యాంక్, ఆత్మకూరు-II బ్రాంచ్, SPSR నెల్లూరు జిల్లా, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు బ్రాంచ్ మేనేజర్ ... దరఖాస్తుదారు
వర్సెస్
శ్రీమతి కొండ్రెడ్డి చిన రాధమ్మ ... ప్రతివాది
టు,
ప్రతివాది: శ్రీమతి కొండ్రెడ్డి చిన రాధమ్మ, భర్త: సుబ్బారెడ్డి, వయస్సు 38 సంవత్సరాలు, వెంకట రెడ్డి పల్లి, అనంతసాగరం మండలం, SPSR నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-524303.

**పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు ప్రత్యామ్నాయ జారీ**

1. గౌరవనీయ ప్రిసైడింగ్ ఆఫీసర్, డిఆర్టి విశాఖపట్నం వద్ద, ఫైనాన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ చట్టం 1993, సెక్షన్ 19 క్రింద దరఖాస్తుదారు ఇతర పరిహారాలతో పాటు అందులో తెలిపిన బ్యాంక్కు రావాల్సిన బకాయి తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలను కలిపి మొత్తమును రాబట్టుకొనేందుకు దరఖాస్తు చేశారు. సదరు క్లెయిమ్కు జవాబు ఇచ్చేందుకు **తేది.23-10-2026, ఉ॥ 10.30 గం॥లకు** ట్రిబ్యునల్ సమక్షంలో హాజరై వ్రాతకపూర్వక స్టేట్మెంట్ దాఖలు చేయవలసిందిగా ఇందుమూలంగా ఆదేశిస్తూ మీకు సమన్లు జారీచేయడమైనది.
2. ట్రిబ్యునల్ ముందు మీరు హాజరైనప్పుడు అనుబంధంతో పాటు దరఖాస్తును సేకరించాలని మీకు నిర్దేశించబడింది.
3. మీరు ఏవైనా డాక్యుమెంట్లను దాఖలు చేయదలిస్తే మీరు వ్రాతపూర్వక స్టేట్మెంట్తో పాటు ఒక లిస్ట్తో దానిని దాఖలు చేయవచ్చును.
4. మీరు స్వయంగా లేదా తగువిధంగా సూచించిన ప్లీడర్/అడ్వకేట్ ద్వారా ట్రిబ్యునల్ సమక్షంలో మీరు హాజరయ్యేటప్పుడు మీ సమోదిత చిరునామా మరియు హాజరు మెమోను దాఖలు చేయవలెను.
5. ఇందులో తెలిపిన తేదీన మీరు హాజరగుటలో విఫలమైతే, ప్రొసీడింగ్ మీ గైర్హాజరులో విచారించబడి నిర్ధారించబడునని గమనించవలెను.

నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 1 అక్టోబర్ 2026 న జారీచేయబడినది.

సమన్లు జారీ చేసిన అధీకృత అధికారి వారి సంతకం

## విద్యార్థులూ.. వినిపించాలి వీరగాధలు

## 31 వరకు దరఖాస్తుల గడువు



**కోట,అక్టోబర్ 3 ప్రభాతవార్త** విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచే దేశ భక్తిని పెం పొందించాలనేలక్ష్యంగా ప్రాజెక్టు వీర్‌గాథ ..6.0 పోటీల నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారంచుట్టింది. స్వాతంత్ర్యసమరయో ధుల ,యుద్ధ వీరుల ధైర్యసాహసాలు, త్యాగాలు జీవిత గాధలును నేటి తరానికి పరిచయం చేయడానికి పోటీలునునిర్వహిస్తోంది.రక్షణ,విద్యామంత్రిత్వ శాఖలు సంయు క్తంగా న్విహించే వీటిలో 3 వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు పాల్గొనేందుకు అర్హులు.
**సూపర్ 100 విజేతలు:** పాఠశాలల్లో తొలుత విద్యార్థులకు పద్య,వ్యాసరచన,చిత్రలేఖనం, పెయింటింగ్, విభాగంలో పోటీల నిర్వహించి ఆ వివరాలను వీర్‌గాథ పోర్టల్‌లో నమోదు చేయాలి. ప్రతి కేటగిరిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన వివరాలు పొందపరిచి, మొదటి 8 మందిని ,జాతీయ స్థాయిలో మొదటి వంద మందిని ఎంపిక చేస్తారు. గణతంత్ర దినోత్సవాన, సూపర్.. 100 విజేతలకు బహుమతులు ,ధ్రువపత్రాలు ఇస్తారు.జాతీయ స్థాయి విజేతలకు రూ 10 వేలు చొప్పన ఇస్తారు.
**షెడ్యూల్ ఇదీ:** సీబీఎస్‌ఈ పాఠశాలలు మినహా జిల్లాలోని ప్రభుత్వ ప్రవేటు పాఠశాలల విద్యార్థులంతా అర్హులే.అన్నీ పాఠశాలల నుంచి అధిక సంక్యలో విద్యార్థులు పాల్గొనేలా చర్యలు తీసుకుంటున్నామని ఎంఇఒ ..2 డి.మస్తానయ్య ప్రభాతవార్తకు తెలిపారు ప్రధానోపాధ్యాయులకు ఆధిశగా మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు ఈ పోటీలపై దృష్టి కేంద్రకరించి ప్రతి పాఠశాలను వీర్‌గాథ వెబ్‌పోర్టల్‌లో నమోదు చేయాలని మస్తానయ్య కోరారు.

## స్పెషలాఫీసర్ పర్యవేక్షణలో అభివృద్ధి జరగాలి



**కోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త** కోట పంచాయతీలో ఎన్నికలయ్యే వరకు సెషలాఫీసర్ పర్యవేక్షణలో అభివృద్ధి పనులు జరగాలని మండల బిజెపి అధ్యక్షుడు గునుపూడి హరి బాబు, బిజెపి సీనియర్ నాయకులు అంబరీష్,రమేష్‌బాబులుకోరారు. శనివారం కోటలోని బిజెపి కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. కోట పంట కాలువ చిన్నాభిన్నమైందని చెప్పారు. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. పంట కాలువపై కొందరు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్నారని చెప్పారు. ఓట్లు పోతాయని ఉద్దేశంతో ఆక్రమణదారుల జోలికి నాయకులు వెళ్లడం లేదన్నారు. దీనిపై సోమవారం బిజెపి ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌డేలో అధికారులకు అర్జీలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, శరత్‌చంద్రారెడ్డి, పరశురామ్‌సాయి, తదితరులు పాల్గొన్నారు.

## నిర్దిష్ట గడువులోగా పిజిఆర్‌ఎస్ అర్జీలను పరిష్కరించాలి

### - జిల్లా రెవెన్యూ అధికారి, పిజిఆర్‌ఎస్ నోడల్ అధికారి విజయకుమార్



**నెల్లూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త – కలెక్టరేట్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాల్సి న బాధ్యత సంబంధిత శాఖల అధికారులపై ఉందని జిల్లా రెవెన్యూ అధికారి, పిజిఆర్‌ఎస్ నోడల్ అధికారి విజయకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధికారులు తమ లాగిన్‌లో పెండింగ్‌లో ఉన్న అర్జీలతో పాటు, నేరుగా అందిన అర్జీలను కూడా ప్రతిరోజూ పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు పారదర్శకంగా పరిష్కరించడంతో పాటు, అర్జీదారులకు సంతృప్తికరమైన పరిష్కారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పిజిఆర్‌ఎస్ అర్జీల పరిష్కారంలో జాప్యం లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, బియాండ్ ఎస్‌ఎల్‌ఏ లేకుండా అర్జీలను ఎప్ప టికప్పుడు సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పారదర్శకంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

## ఘనంగా ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవ వేడుకలు

### - వయోవృద్ధులకు అవసరమైన సేవలకు ప్రభుత్వ యంత్రాంగం ఏళ్ల వేళల అందుబాటులో ఉంటుంది - జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



**నెల్లూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త – కలెక్టరేట్** ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని నెల్లూరు నగరంలోని టౌన్ హాల్ నందు 13 స్వచ్ఛంద సంస్థలకు సంబందించిన నిర్వాహకులు, ఆశ్రమం నందు వసతి పొందు వయో వృద్ధులతో కలిపి వేడుకలను సహాయ సంచాలకులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ వారి అద్వరయములో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు విచ్చేసి వయోవృద్ధులకు అవసరమైన సేవలు అందించడానికి ప్రభుత్వము మరియు ప్రభుత్వ యంత్రాంగం ఏళ్ల వేళల అందుబాటులో ఉంటుందని వారికి తగు సూచనలను అందించి తదుపరి వారికి అవసరైన ఉపకరణాలు (చేతి కర్రలు) పంపిణీ చేసారు. ఇంకనూ ఈ శాఖ ద్వారా 13 వృద్ధాశ్రమాలలో ప్రతి ఒక్కరికీ ఉపయోగపడే విధంగా 13 డిజిటల్ గడియారములు ప్రోత్సాహకంగా పంపిణీ చేసారు. తదుపరి కార్యక్రమంలో వయోవృద్ధులలో మానసిక ఉత్తేజం కలిగించుటకు వారి చేత వినోద కార్యక్రమాలు నిర్వహించడం జరిగినదని శాఖ సహాయ సంచాలకులు ఏ మహమ్మద్ అయూబ్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** గతంలో మా దిరిగా కాకుండా ప్రస్తుతం రైతులకు రాజము ద్రతో కూడిన పాసు పుస్తకాలను ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య అన్నారు. కోవూరు మండలం వేగూరు గ్రామ పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో శనివారం 465 మంది రైతులకు నూతనంగా పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఈ పాస్ పుస్తకంలో సాంకేతికపరమైన అంశాలు ఎన్నో ఉన్నాయన్నారు. ఈ పాస్ పుస్తకంలో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే అందులో పూర్తి వివరాలు కనిపించే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రైతులు ఈ పాసు పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. టీడీపీ సీనియర్ నాయకుడు వేగూరు సుబ్బానాయుడు కరేటి శ్రీనివాసులు, మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంపిణీ చేసిన పాసు పుస్తకాలు ముఖ్యమంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఫోటోలతో ఏర్పాటు చేసి ఇచ్చారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో అందుకు భిన్నంగా ఎవరి ఫోటోలు లేకుండా కేవలం ప్రభుత్వ చిహ్నం అయిన కలశంతో నూతనంగా రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను అందించేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా చొరవ తీసుకున్నారన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వానికి , కృషి చేసిన రెవెన్యూ అధికారులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. అనంతరం రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ అధికారి మల్లికార్జున రావు,, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యేచే 6న సబ్ ట్రెజరీ కార్యాలయం ప్రారంభం



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త** : కోవూరు లోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో 1.10కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మాణం చేపట్టిన సబ్ ట్రెజరీ కార్యాలయ నిర్మాణం పనులు చివరి దశకు చేరుకున్నాయి. ఏపీఎం ఐడీఏసీ ఆధ్వర్యంలో ఈ భవనాన్ని నాణ్యతగా నిర్మించేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. నూతనంగా నిర్మా ణంచేపడు తున్న కోవూరు సబ్‌ట్రెజరీ కార్యాలయ నూతన భవనాన్ని ఈ నెల 6వ తేది సోమవారం ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. గత వంద సంవత్సరాలకు పైగా సబ్ ట్రెజరీ కార్యాలయ భవనం అప్పట్లో బ్రిటిష్ ప్రభుత్వం నిర్మించిన భవనంలోనే ఉంది. వర్షాకాలం వస్తే ఈ భవనం అంతా వర్షపు నీటితో నిండే పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వంలో నూతన భవనం నిర్మాణం ప్రారంభం కావడం సంతోషంగా ఉందని సబ్ ట్రెజరీ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఎస్‌ఎంసీ ఎన్నికలు



**సైదాపురం, అక్టోబర్3, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం జరిగిందని మండల విద్యాశాఖాధికారులు విజయ కుమారి, సుప్రియ తెలిపారు. మండలంలోని ఉన్న 86 పాఠశాలలకు సంబంధించి 85 పాఠశాలలకు ఎన్నికలు నిర్వహించి చైర్మన్‌లను, వైస్ చైర్మన్‌లను పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని వారు తెలిపారు. పాలూరు గ్రామంలో ఉన్న ఎంపీపీఎస్ ఏడబ్ల్యూ పాఠశాల నందు కోరం లేక ఎన్నికలు వాయిదా పడడం జరిగిందని, ఆగిన పాఠశాల ఎన్నికలను తదుపరి నిర్వహించడం జరుగుతుందని వారు అన్నారు.

## పల్లె పండుగ 3.0 విజయవంతం చేయుటకు సహకరించినందుకు కృతజ్ఞతలు : ఎమ్మెల్యే



**నెల్లూరు, అక్టోబర్2,ప్రభాతవార్త- వైద్యం** పల్లెపండుగ 3.0కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నాయకు లు, అధికారులు, కూటమి నేతలను ఉదయగిరి శాసన సభ్యులు కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల భాగస్వామ్యంతో పల్లె పండుగ 3.0 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడంలో సహకరించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, నెల్లూరు జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీని వాసులు రెడ్డి, నెల్లూరు జిల్లా పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డిను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకుల తరపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదే విధంగా, ఇంచార్జి మంత్రి ఫరూక్ అబ్దుల్లా, పుర పాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్ధన్ రెడ్డి, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీదమస్తాన్‌రావు ,కార్యక్రమ పరిశీలకులు, పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కావలిశాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి,కనిగిరి శాసనసభ్యులు ముక్కుఉగ్రనరసింహారెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరునాగేశ్వరరావు,గిద్దలూరుశాసనసభ్యులు ముట్టుమాల అశోక్‌రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామంచెర్ల జనార్ధన్, గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్, వెంకటగిరిశాసనసభ్యులు కురుగొండ్లరామకృష్ణ, సూళూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ, శాసనమండలి సభ్యులు కంచెర్ల శ్రీకాంత్, వక్ఫ్ బోర్డు రాష్ట్ర చైర్మన్ ఎస్.కె. అబ్దుల్ అజీజ్, ఏపీ ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ చైర్మన్ జెడ్. శివప్రసాద్, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, కనీస వేతనాల బోర్డు రాష్ట్ర చైర్మన్ పెల్లకూరు శ్రీనివాసులు రెడ్డి, ఆక్వా కల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ రాష్ట్ర చైర్మన్, ఆనం వెంకట రమణారెడ్డి గారు, ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పొలంరెడ్డి దినేష్ రెడ్డి, టిడ్కో రాష్ట్ర చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డికు, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మీగడ ఓబుల్ రెడ్డికు పత్రికాముఖంగా ప్రత్యేకకృతజ్ఞతలు తెలియ జేశారు.అలాగే, జోనల్ కోఆర్డినేటర్ గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్సీ మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ప్రాంగణ పరిశీలకులు, మాజీ హుండి ఎమ్మెల్యే ప్రస్తుత ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, కృష్ణా జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల, వివిధ శాఖల జిల్లాలోని అధికారులకు, ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకులు తరపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా పల్లె పండుగ 3.0 కార్యక్రమంకు మండలాల వారీగా పరిశీలకులుగా వ్యవహరించినటువంటి సీతారామపురం మండల పరిశీలకులు గుంటూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్, ఉదయగిరి మండల పరిశీలకులు ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య, వరికుంటపాడు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు సభ్యులు కే.కే. చౌదరి, కొండాపురం మండల పరిశీలకులు బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, జలదంకి మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ వన్యకుల క్షత్రియ సహకార ఆర్థిక సంస్థ సభ్యులు సి.ఆర్. రాజన్, కలిగిరి మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రపాలఏకరి, ఏకిల, వ్యాకుల, ఏకిరి, నాయని వారు,పాలెగారు, తొలగరి,కావలి సంక్షేమ అభివృద్ధి సొసైటీ ప్రతినిధి కందూరి నాగేశ్వర నాయుడు, వింజమూరు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ మిషన్‌సభ్యులు మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, దుత్తలూరు మండల పరిశీలకులు ఆంధ్రప్రదేశ్ యాదవ సంక్షేమ, అభివృద్ధి సంస్థ సభ్యులు జి. నరసింహ యాదవ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం, మౌలిక వసతుల మెరుగుదలే లక్ష్యంగా నిర్వహించిన పల్లె పండుగ 3.0 కార్యక్రమం విజయవంతం కావడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజలు అందించిన సహకారం ఎంతో కీలకమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. నాయకుల సూచనలు, అధికారుల సమన్వయం, కార్యకర్తల కృషి, ప్రజల భాగస్వామ్యం కలిసివచ్చినప్పుడే ఇలాంటి భారీ కార్యక్రమాలను విజయ వంతంగా నిర్వహించడం సాధ్యమవుతుందని ఆయన తెలిపారు.

భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు అందరి సహకారం కొనసాగాలని ఆకాంక్షించారు. పల్లె పండుగ 3.0 విజయవంతం కావడం సమిష్టి కృషికి, సమన్వయానికి, ప్రజల భాగస్వామ్యానికి నిదర్శనమని పేర్కొంటూ, కార్యక్రమం విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు, కూటమి కార్యకర్తలు, నాయకులు తరపున ఎమ్మెల్యే కాకర్ల సురేష్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎమ్మెల్యే గారూ.. ఈ రోడ్డుపై దృష్టి సారించరూ..



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** కోవూరు మండలం కోవూరు నుంచి గంగవరం గ్రామానికి వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు స్థానిక నాగులకట్ట సమీపంలో ఉన్న రహదారి పూర్తిగా ధ్వంసమై ద్విచక్రవాహన చోదకులు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం ఈ రహదారి గుండా ఆటోలు ద్విచక్ర వాహనాలు ప్రయాణిస్తూనే ఉన్నాయి. కనీసం ధ్వంసమైన ఈ రహదారి ప్రాంతాన్ని మరమ్మతులు చేయాలనే ఆలోచన సంబంధిత శాఖ అధికారుల్లో కలుగుతున్న దాఖలాలు లేవు. దీంతో గంగవరం వెళ్లే ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడుతూ ప్రయాణం చేయాల్సి న దుస్థితి ఏర్పడింది. ఈ విషయమై కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేక దృష్టి సారించి మరమ్మతులకు గురైన ఈ ప్రాంతాన్ని రహదారి నిర్మాణం చేపట్టేలా చొరవ తీసుకోవాలని గంగవరం గ్రామస్తులు కోరుతున్నారు.

## కాలువ ఇలా.. నీరు పారేది ఎలా ?



**కోవూరు, అక్టోబరు3 ప్రభాతవార్త :** ప్రస్తుతం వర్షాభావం ఆశించిన మేర లేకపోవడంతో రైతులు కాలువలోని నీటిపై ఆధార పడాల్సి న పరిస్థితి ఏర్పడింది. మండలంలోని పలు ఇరిగేషన్ కాలువలు పూర్తి గా గుర్రపు డెక్కఆకుతో నిండిపోయి ఉన్నాయి. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో ఈ కాలువ గుండా నీరు ప్రవహించాలంటే గుర్రపు డెక్కతో సమస్య ఏర్పడుతుంది. ఇటీవల కాలంలో నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన నీటి సంఘాలు ఈ పంట కాలువలపై దృష్టి సారించి గుర్రపు డెక్క ఆకును తొలగించేలా చర్యలు తీసుకోవాలని కాలువ పరిధిలోని రైతులు కోరుతున్నారు. ఇటీవల కాలంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీపీఆర్ ఫౌండేషన్ ద్వారా ఈ ఇరిగేషన్ కాలువలు పరిశుభ్రం చేసేందుకు ప్రొక్లెయిన్ కూడా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో పలు కాలువలు పూర్తిగా గుర్రు డెక్క ఆకుతో నిండిపోయి ఉన్నాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని నీటి సంఘాల అధ్యక్షులు ప్రత్యేక చొరవ తీసుకుని గుర్రపు డెక్కను తొలగించాలని కాలువ పరిధిలోని రైతులు కోరుతున్నారు.

## గూడూరు డిఎస్పీగా కె.నరసింహ మూర్తి బాధ్యతలు స్వీకరణ



**గూడూరు, అక్టోబర్ 3, ప్రభాతవార్త** గూడూరు సబ్ డివిజన్ పోలీసు అధికారిగా కె.నరసింహమూర్తి బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తిలో విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీలలో భాగంగా డిఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు డివిజన్ పరిధిలోని పోలీసు అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డివిజన్ పరిధిలో శాంతి భద్రతులను పరిరక్షించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. ఎవరైనా చట్ట కివ్యతిరేక అఘాయిత్యాలుకి రౌడీయిజం పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యువత గంజాయికి, అలవాటు పడకుండా ఉండాలని అదేవిధంగా రౌడీషీటర్లు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు.

## 37వ వార్డు అభివృద్ధికి రూ.50లక్షల నిధులు ప్రకటించిన ఎమ్మెల్యే




**కావలి,అక్టోబర్ 3, ప్రభాతవార్త:** కావలి పట్టణంలోని 37వ వార్డులో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఎమ్మెల్యే దగుమాటి వెంక టకృష్ణారెడ్డి శనివారం ప్రజా దర్బార్ కార్యక్ర మాన్ని నిర్వహించి 50 లక్షల రూపాయల నిధులను ప్రకటించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో,ప్రజా సమస్యలను వారి వద్దకే వెళ్లి పరిష్కరించాలనే ఉద్దేశంతో ఇంటింటికి ఎమ్మెల్యే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఎన్నికల్లో 37వ వార్డు ప్రజలు తనపై చూపిన ఆదరాభిమానాలు మరువలేనివని,ఆ రుణాన్ని అభివృద్ధి రూపంలో తీర్చుకుంటానని హామీ ఇచ్చారు. అందులో భాగంగానే ఈ వార్డు అభివృద్ధి కోసం రూ.50 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను త్వరలోనే ప్రారంభించబోతున్నామని వెల్లడించారు. వార్డులోని ప్రతి సమస్యను గుర్తించి, క్రమంగా అన్నింటినీ పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్,తాసి ల్దార్ శ్రావణ్ కుమార్, పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు,ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు,రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు,జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి యోగూరి చంద్రశేఖర్ అధికారులు,వార్డు నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## కల్తీ పాలు పై అధికారులు కొరడా



**వెంకటాచలం అక్టోబరు3 ప్రభాతవార్త :** గుట్టు చప్పుడు కాకుండా రైతులు వద్ద నుంచి పాలు స్వీకరించి అందులో వంట నూనె కలిపి పాలు వ్యాపారం చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతనిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు వెల్లడించారు. మండల పరిధిలోని తిక్కవరపు పాడు గ్రామానికి చెందిన పంబ ఏసుదాస్ గత కొంతకాలంగా కల్తీ పాలు వ్యాపారం నిర్వహిస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. శనివారం తిక్కవరపాడు గ్రామంలోని ఏసుదాసు ఇంటికి అధికారులు తనిఖీ చేయగా అందులో కల్తీ పాలు బయటపడ్డాయి. పాలు కల్తీ కి ఉపయోగిస్తున్న మిశ్రమాన్ని ఆయిల్ ప్యాకెట్ ను కల్తీ చేసిన పాలను గుర్తించారు. దీంతో జిల్లా జాయింట్ కలెక్టర్ వద్ద అతనిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలియజేశారు. ఈ దాడుల్లో అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి వెంకటేశ్వరరావు వీఆర్వో సుమలత పాల్గొన్నారు.

## ప్రజా వైద్యులు డాక్టర్ నీలిశెట్టి ప్రభాకర్ నాయుడు అస్తమయం

## ఆయన జ్ఞాపకాలు చిరస్మరణీయం





**కావలి, అక్టోబర్2,ప్రభాతవార్త:** కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్,కాపు నేత,ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ నీలిశెట్టి ప్రభాకర్ నాయుడు (89) కన్నుమూశారు. కొంతకాలంగా అనా రోగ్యంతో బాధపడుతున్న ఆయన అక్టోబర్ 3వ తేదీన తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి పట్ల రాజకీయ ప్రముఖులు, ప్రజాప్రతి నిధులు, వైద్యులు, వివిధ స్వచ్ఛంద సంస్థల బాధ్యులు,రెడ్ క్రాస్,రోటరీ క్లబ్, వివిధ వర్గాల ప్రజలు తీవ్ర మనస్థాపంచి సంతాపం వ్యక్తం చేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ధర్మవరం నుండి కావలికి వచ్చి డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్య రంగంలో విశేష సేవలు అందించారు. ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు కార్పొరేట్ అందించాలని ఎన్నో మెగా ఉచిత మెడికల్ క్యాంపులను నిర్వహించడమే కాకుండా ఉచితంగా,నామమాత్రపు ఖర్చుతో లక్షలాది సర్జరీలు నిర్వహించి ప్రజా వైద్యుడిగా ప్రత్యేక గుర్తింపు పొందారు.వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉంచుతూ,అనేక కుటుంబాలకు అండగా నిలిచారు. వైద్య వృత్తితో పాటు ప్రజా జీవితంలోనూ డాక్టర్ ప్రభాకర్ నాయుడు తనదైన ముద్ర వేశారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతగా, జీవితకాల సభ్యులుగా కావలి మున్సిపాలిటీ మాజీ ఛైర్మన్‌గా పనిచేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారు.ఆయన కాలంలో కావలి పట్టణాన్ని ఎంతో అభివృద్ధి చేయడం జరిగింది. ప్రజలతో ఆత్మీయంగా మెలుగుతూ, వారి సమస్యల పట్ల స్పందించే నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజా వైద్యుడిగా అందించిన సేవలు, ప్రజా జీవితంలో చేసిన కృషి, ఆయనతో ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని పలువురు ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా ఆర్థిక స్థోమత లేని వారికి వైద్య సేవలు అందించడంలో ఆయన చూపిన మానవతా దృక్పథం ఎప్పటికీ గుర్తుండిపోతుందని పేర్కొన్నారు. డాక్టర్ ప్రభాకర్ నాయుడు మృతి కావలి ప్రజలకు,ఆయన అభిమానులకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని పలువురు సంతాపం వ్యక్తం చేశారు.ప్రాణాలను కాపాడిన వైద్యునిగా,ప్రజలకు అండగా నిలిచిన నాయకునిగా ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.

## డాక్టర్ ప్రభాకర్ నాయుడుకి నివాళులర్పించిన మన్నెమాల



**కావలి, అక్టోబర్ 3, ప్రభాతవార్త:** ప్రజా వైద్యు లు, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు మృతి చెందిన సంద ర్భంగా శనివారం జనసేన పార్టీ సీనియర్ నా యకులు మన్నెమాల సుకుమార్ రెడ్డి ఆయన పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవం తుని ప్రార్థించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం ఆయన వైద్య వృత్తిలో, రాజకీయంగా చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు సమ్మను వెంకటసుబ్బయ్య,జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు,వీర మహిళలు జనసైనికులు పాల్గొన్నారు.

## పాఠశాల ఎన్నికల్లో ఉద్దండ తతంగం..

### హెచ్‌ఎంపై చోటా నాయకుడి దౌర్జన్యం!

### కోరం లేక వాయిదా పడిన చైర్మన్ ఎన్నిక బంధనలు చెబితే బెదిరింపులకు దిగిన వైనం ముందే చైర్మన్నంటూ పెత్తనం.. రంగంలోకి దిగిన పోలీసులు





**విడవలూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త:** మం డలం లోని వావిళ్ళ జడ్పీ హైస్కూల్లో పాఠ శాల అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎన్నిక రసా భాసగామారింది. నిబంధనల ప్రకారం కోరం లేక ఎన్నిక వాయిదా పడగా.. సదరు స్థానిక చోటా నాయకుడు ప్రధానోపాధ్యా యుడిపై (హెచ్‌ఎం) దౌర్జన్యానికి దిగిన ఘటన విస్మ యానికి గురిచేసింది. ఎన్నిక జరగకముందే తానే చైర్మన్నంటూ అతను చేస్తున్న పెత్త నంపై విద్యార్థుల తలిదండ్రులు తీవ్ర ఆం దోళన వ్యక్తం చేస్తున్నారు. జరిగింది ఇదీ.. పాఠశాల చైర్మన్ ఎన్నికలు ఇప్పటికే రెండు సార్లు వాయిదా పడగా.. తాజాగా నిర్వ హించిన ఎన్నికల్లోనూ అదేతంతు పునరా వృతమైంది. మొత్తం 186మంది ఓటర్లు ఉన్నఈపాఠశాలలో, ఎన్నిక సజావుగా సాగాలంటే నిబంధనల ప్రకారం కనీసం 50 శాతం అనగా 93 మందికోరం ఉండాలి.అయితే, ఎలక్షన్ సమయంలో కేవలం 49మంది మాత్రమే హాజయ్యారు. వారిలోనూ కొందరు నకిలీ ఓటర్లు ఉన్నట్లు తేలింది.ఇప్పటికే 38 మంది ఓటర్లు సంతకాలు పెట్టి వెళ్లిపోగా,మొత్తంగా 87మంది సంతకాలు పూర్త య్యాయి. నకిలీలతో కలిపి నిబంధనల ప్రకారం జరగాలంటే ఇంకా 6 మంది ఓటర్లు ఉండాలి. మధ్యాహ్నం 1గంట వరకు ముగియాల్సి న ఈ ప్రక్రియను,అందరూ వస్తారనేఆశతో మధ్యాహ్నం2 గంటల వరకుపొడిగించినా..ఆఓటర్లు రాకపోవడంతో కోరంలేకఎన్నిక నిలిచిపోయింది.
**హెచ్‌ఎంపై బెదిరింపులు..** కోరం లేకపోవడంతో ఎన్నిక నిర్వహించడం కుదరదని హెచ్‌ఎం స్పష్టం చేశారు. దీంతో అదే గ్రామానికి చెందిన ఓ చోటా నాయకుడు విచక్షణ కోల్పోయి ప్రధానోపాధ్యాయుడిపై దౌర్జన్యానికి దిగాడు.
**కోరంతో నీకేం పని..** ఎలక్షన్ జరపాల్సిందే, నువ్వెలా జరపవు? అంటూ బెదిరింపులకు పాల్పడ్డాడు. దీనికి హెచ్‌ఎం ధైర్యంగా బదులిస్తూ.. నియమ నిబంధనల ప్రకారమే ఎన్నికలు కొనసాగిస్తాము తప్ప, ఒకరి ఇష్టానుసారం చేయడం కుదరదు అని తేల్చిచెప్పారు. దీంతో ఆ నాయకుడు ఎలా జరుపుకుంటావో చూస్తాఖిఖి అంటూ హెచ్‌ఎంను భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ వివాదం ముదురుతుండటంతో వెంటనే రంగంలోకి దిగిన స్థానిక పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చి వివాదాన్ని సర్దుబాటు చేశారు.
**తల్లిదండ్రుల ఆందోళన** ఎన్నికల ప్రక్రియ పూర్తికాకముందే, సదరు నాయకుడు తానే పాఠశాల చైర్మన్నంటూ ముందుగానే పెత్తనం చెలాయిస్తుండటం విద్యార్థులను, ఉపాధ్యాయులను ఆశ్చర్యపరిచింది. ఎన్నిక కాకముందే ఈ స్థాయిలో జోక్యం చేసుకుంటున్న వ్యక్తి.. ఒకవేళ రేపు నిజంగానే చైర్మన్ అయితే పాఠశాల పరిస్థితి, తమ పిల్లల భవిష్యత్తు ఏమవుతుందోనని తల్లిదండ్రులు తీవ్ర అయోమయంలో, భయాందోళనలో పడ్డారు.ఇలాంటి అసాంఘిక శక్తులపై విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు